


రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులు పరిశీలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

RNI NO:Title-Code:-TELTEL02102

# జర్నలిస్ట్ వార్త

తెలుగు దిన పత్రిక

అనుక్షణం ప్రజల పక్షం...

WANTED
రిపోర్టర్లు కావలెను
జర్నలిస్ట్ వార్త
దిన పత్రికలో పని చేయుటకు
తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలోని
అన్ని జిల్లా,మండల,కేంద్రాలకు రిపోర్టర్లు కావలెను
JV NEWS
ఎడిటర్: బిర్రు కరుణాకర్
Cell:9701249103

హైదరాబాద్, సంపుటి :1 సంచిక : 272 గురువారం 24-10-2024 పేజీలు : 4 వెల : 3-00

Published From Wargangal : Cerculated in Hyderbad, Rangareddy,Nalgonda,Khammam,Wangal,MahaboobNagar,Medak and All District



ఈ సిఫారసులతో ధాన్యం

## పాలసీ-24 సిద్ధం

- అవి ఇచ్చిన మిల్లర్లకే ధాన్యం కేటాయింపులు
- ధాన్యం మిల్లింగ్ చార్జీలు పెంచేందుకూ ఓకే
- నేడు సీఎం రేవంత్‌కు అందజేత
- ఈ సారి రికార్డు స్థాయిలో కొనుగోళ్లు: మంత్రి ఉత్తమ్

హైదరాబాద్, **జర్నలిస్ట్ వార్త**

గతంలో మాదిరిగా రైస్ మిల్లర్లకు అప్పనంగా ధాన్యం అప్పగించకుండా... బ్యాంకు గ్యారెంటీ తీసుకున్న తర్వాతే కేటాయించాలని మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదించింది. నిర్ణీత ధాన్యం పరిమాణానికి అనుగుణంగా బ్యాంకుల్లో ఆస్తులు తాకట్టుపెట్టి.. బ్యాంకు గ్యారెంటీ పత్రాలు తీసుకొని, పౌరసరఫరాల సంస్థకు అప్పగించిన రైస్ మిల్లర్లకే ఇకపై ధాన్యం కేటాయించాలని నిర్ణయించింది. ఈ మేరకు ధాన్యం సేకరణపై డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు, తుమ్మల

మిగతా 2లో



## శ్రీధర్‌బాబు సమక్షంలో ఎంవోయూ

- జీనోమ్ వ్యాలీలో బయోప్రాసెస్ సెంటర్
- థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ ప్రకటన
- గంగారెడ్డి హత్య వెనక ఎవరున్నా విడిచిపెట్టబోమన్న మంత్రి
- 'ముఖాముఖి'లో ఫిర్యాదుల స్వీకరణ

హైదరాబాద్, **జర్నలిస్ట్ వార్త** అమెరికాకు చెందిన థెర్మో ఫిషర్ సైంటిఫిక్ సంస్థ హైదరా బాద్‌లోని జీనోమ్ వ్యాలీలో 'బయోప్రాసెస్ డిజైన్ సెంటర్ (బీడీసీ)'ను నెలకొల్పబోతోంది. ఈ మేరకు బుధవారం సచివాలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు సమక్షంలో కంపెనీ ప్రతినిధులు ఒప్పందం కుదుర్చుకున్నారు. 10 వేల చదరపు అడుగుల నిర్మిత స్థలంలో 2025 తొలి త్రైమాసికంలో డిజైన్ సెంటర్ పూర్తి స్థాయిలో వినియోగంలోకి వస్తుందని మంత్రి తెలిపారు. బీడీసీ ఏర్పాటుతో స్థానిక ఫార్మా, లైఫ్

- మిగతా 2లో పేజిలో



## బీఆర్ఎస్ నేతల అరెస్టు ఖండిస్తున్నం

- సిమెంట్ ఫ్యాక్టరీని అడ్డుకుంటాం
- మరోసారి ప్రజాభిప్రాయం సేకరించండి
- మీడియాతో మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి

వివరాలు 2లో



## పాక్‌తో సయోధ్యకు కృషి చేయాల్సిందే

కాశ్మీర్ శాంతికి అదే మార్గం

మళ్లీ పాతపాట పాడిన మెహబూబా ముఫ్తీ

వివరాలు 2లో

## సీఎం చంద్రబాబుతో ముస్లిం నేతల భేటీ




సీఎం ను కలిసిన ముస్లిం సంఘాల ప్రతినిధులు, ఎమ్మెల్యేలు

కేంద్రం ప్రతిపాదించిన వక్ఫ్ యాక్ట్ అమెండ్మెంట్ పై అభ్యంతరాలు వివరించిన ప్రతినిధులు



## కరెంటు చార్జీల భారం వద్దు

- డిస్కంలను లాభాలు గడించే కంపెనీలుగా చూడొద్దు
- 1200 కోట్లు ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో అందించాలి
- ఈఆర్సీ బహిరంగ విచారణలో బీఆర్ఎస్ నేత మధుసూదనాచారి
- విద్యుత్తు చార్జీల పెంపు సరికాదన్న పలు రంగాల నిపుణులు





కొండా సురేఖ వ్యాఖ్యలు

# తీవ్ర అభ్యంతరకరం

పరువునష్టం కేసులో ప్రజాప్రతినిధుల కోర్టులో బీఆర్ఎస్ నేత కేటీఆర్ వాంగ్మూలం

- రాతపూర్వకంగా మీ ముందు పెట్టాను
- ఇన్నేండ్ల నా ప్రజాజీవితం, అవార్డులు పరువు, ప్రతిష్టలను మంటగలిపారు
- ఆ మాటలు నా నోటితో నేను చెప్పలేను
- దాసోజు శ్రవణ్‌కుమార్ సాక్ష్యం నమోదు

హైదరాబాద్/నాంపల్లి **జర్నలిస్ట్ వార్త**

కోర్టులు, ఇన్నేండ్లు ప్రజాజీవితంలో ఉంటూ కాపాడుకున్న తన పరువు ప్రతిష్ఠలు దెబ్బతీసేలా రాష్ట్ర మంత్రి కొండా సురేఖ తీవ్ర అభ్యంతరకరమైన వ్యాఖ్యలు చేశారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కే తారకరామారావు ఆరోపిం చారు. బాధ్యత గల మంత్రి పద విలో ఉండి అత్యంత దిగజారుడు వ్యాఖ్యలు చేశారని తెలిపారు. కొండా సురేఖపై దాఖలుచేసిన పరువునష్టం దావాలో కేటీఆర్ బుధవారం ప్రజాప్ర తినిధుల కోర్టులో తన వాంగ్మూలం ఇచ్చారు. సుమారు అర్ధగంటపాటు కేటీఆర్ వాంగ్మూలాన్ని కోర్టు నమోదు చేసుకున్నది. మంత్రి మాట్లాడిన మాటలు కొన్ని చెప్పలేని విధంగా ఉన్నా యని కేటీఆర్ అన్నారు. వ్యక్తి గతంగా తనకు, పార్టీ ప్రతిష్ఠకు గండికొట్టాలనే ఉద్దేశంతో అనుచిత వ్యా ఖ్యలు చేశారని తెలిపారు. ఆమె తనపై, సాటి మహిళ సమంత మీద ఎలాంటి జుగుప్సాకరమైన వ్యాఖ్యలు చేసిందో.. తన నోటితో కోర్టులో చెప్పలేనని అన్నారు. బహిరంగంగా (ఓపెన్ కోర్టులో)

మిగతా 2లో

# సరిహద్దు గస్తీ

## ఇరు దేశాల మధ్య ముందడుగు

### బ్రిక్స్ సదస్సులో భారత్, చైనా చర్చలు

### జిన్‌పింగ్‌తో ప్రధాని మోడీ చర్చలు




మాస్కో,**జర్నలిస్ట్ వార్త**

రష్యాలోని కజన్‌లో జరుగుతోన్న బ్రిక్స్ దేశాల 16వ శిఖరాగ్ర సదస్సులో కీలక పరిణామం చోటుచేసుకుంది. భారత్ ప్రధాని నరేంద్ర మోదీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మధ్య ద్వైపాక్షిక చర్చలు జరిగాయి. సరిహద్దు గస్తీపై జరిగిన ఒప్పందాన్ని ఇరువురు నేతలు స్వాగతించారు. ఈ సందర్భంగా మోదీ మాట్లాడుతూ.. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం ఇరు దేశాల ప్రాధాన్యంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఐదేళ్ల తర్వాత అధికారికంగా సమావేశం అవుతున్నాం. భారత్-చైనా సంబంధాలు ఇరు దేశాల ప్రజలకే కాకుండా ప్రపంచ శాంతి, సుస్థిరత, పురోగతికి ఎంతో ముఖ్యమని విశ్వసిస్తున్నాం. గత నాలుగేళ్లుగా సరిహద్దులో తలెత్తిన సమస్యలపై ఇటీవల వచ్చిన ఏకాభిప్రాయాన్ని స్వాగతిస్తున్నాం. సరిహద్దులో శాంతి, సుస్థిరతను కాపాడుకోవడం మన

- మిగతా 2లో పేజిలో

# కొండా సురేఖ వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం

(మొదటి పేజి (తరువాయి)

అసభ్య పదజాలాన్ని చదవడం మంచిదికాద, ఆమె చేసిన వ్యాఖ్యలను పిటిషన్‌లో పేర్కొన్నట్టు విన్నవించారు. సిరిసిల్ల నియోజకవర్గం నుంచి వరుసగా ఐదుసార్లు శాసనసభ్యుడిగా ఎన్నుకోబడి, ప్రజలకు సేవలందిస్తునట్టు తెలిపారు. తాను ఉన్నత విద్యావంతుడినని, అమెరికాలో, భారత్‌లో ప్రముఖ కంపెనీల్లో ఉద్యోగం చేశానని చెప్పారు. 2006లో తెలంగాణ ఉద్యమం ఉవ్వెత్తున్న సాగుతున్న సమయంలో నెలకు రూ.4 లక్షల వేతనం సంపాదిస్తున్నప్పటికీ ఉద్యోగానికి రాజీనా వ చేసి తెలంగాణ ఉద్యమంలో పాల్గొన్నానని తెలిపార

**రాష్ట్ర ప్రజల ప్రశంసలు పొందా..**

తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీకి ప్రధాన కార్యదర్శిగా బాధ్యతలు నిర్వర్తించానని, ఎమ్మెల్యేగా, మంత్రిగా రాష్ట్ర అభివృద్ధికి విశేష సేవలందించడంతో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో తనకు అవార్డులు లభించాయని కేటీఆర్ తెలిపారు. 18 సంవత్సరాలపాటు ప్రజలతో మమేకమై మచ్చలేకుండా రాష్ట్ర ప్రజల ప్రశంసలు పొందానని చెప్పారు. తాను అందించిన సేవలకు గుర్తింపుగా మీడియా సంస్థలు సైతం 'యంగ్ పొలిటీషియన్' అవార్డుతో సత్కరించాయని వెల్లడించారు. వ్యక్తిగతంగా, రాజకీయంగా ప్రజల మధ్య తనకు మంచి పేరు, ప్రతిష్ఠలున్నాయని వివరించారు.



**కావాలని నిరాధార ఆరోపణలు**


మంత్రి కొండా సురేఖ మీడియా సమావేశంలో కావాలని తనపై నిరాధార ఆరోపణలు చేశారని కేటీఆర్ చెప్పారు. ఆ వ్యాఖ్యలు టీవీ చానళ్లు, సామాజిక మాధ్యమాలు, డిజిటల్ మీడియాలో ప్రసారం అయ్యాయని, ఆ వార్తా కథనాల ద్వారా సాక్షులుగా ఉన్నవారు తీవ్ర కలత చెందారని తెలిపారు. ఈ కేసులో సాక్షులుగా ఉన్నవారితో 18 సంవత్సరాలుగా తనకు పరిచయం ఉన్నదని, తన గురించి, గౌరవ మర్యాదల గురించి వారికి తెలుసు అని పేర్కొన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యల వల్ల తన పరువుకు భంగం వాటిల్లిందని అన్నారు. కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలు ఏమిటి? వాటి గురించి వివరాలు చెప్పగలరా? అని జడ్జి ప్రశ్నించారు. మహిళల పట్ల తనకెంతో గౌరవం ఉన్నదని, కొండా సురేఖ సాటి మహిళ సమంతతోపాటు తనపై చేసిన అతినీచమైన, జుగుప్సాకరమైన వ్యాఖ్యలను పవిత్రమైన కోర్టులో తన నోటితో చెప్పలేనని అన్నారు. తన రాజకీయ ఎదుగుదలను ఓర్వలేక ఉద్దేశపూర్వకంగా నిందలు వేశారని, ఈ దుశ్చర్యలను తీవ్రంగా పరిగణించి చట్టపరమైన క్రిమినల్ చర్యలు తీసుకోవాలని కోర్టును కోరారు. టీవీల్లో, పత్రికల్లో, సామాజిక మాధ్యమాల్లో, డిజిజల్ మీడియాలో వచ్చిన వార్తాకథనాలకు సంబంధించిన క్లిప్పింగులను ఫిర్యాదు పత్రానికి జోడించినట్టు వివరించారు.

నాంపల్లి కోర్టుకు హాజరై వాంగ్మూలం సమర్పించి బయటకు వస్తున్న కేటీఆర్

**దాసోజు శ్రవణ్ వాంగ్మూలం**

ఈ కేసులో సాక్షిగా ఉన్న దాసోజు శ్రవణ్‌కుమార్ స్టేట్‌మెంట్‌ను కోర్టు నమోదు చేసింది. 2007 నుంచి కేటీఆర్‌తోనే రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తున్నానని శ్రవణ్ తెలిపారు. అక్టోబర్ 2న టీవీల్లో వచ్చిన వార్తలను చూసి బాధకు గురయ్యానని, మంత్రి కొండా సురేఖ కేటీఆర్‌పై చేసిన వ్యాఖ్యలు అత్యంత జుగుప్సాకరంగా ఉన్నాయని తెలిపారు. అసభ్య పదజాలంతో చేసిన వ్యాఖ్యలు కేటీఆర్‌పై గౌరవాన్ని తగ్గించేలా ఉన్నాయని, టీవీల్లో వచ్చిన వార్తల గురించి తాను కేటీఆర్ దృష్టికి తీసుకెళ్లినట్టు తెలిపారు. ఆమె మీడియాలో చేసిన ప్రసంగం బాధ పెట్టిందని పేర్కొన్నారు. తదుపరి విచారణను కోర్టు ఈ నెల 30కి వాయిదా వేసింది. మిగతా ముగ్గురు సాక్షుల వాంగ్మూలాలను కోర్టు ఆ రోజు నమోదు చేయనున్నది.

## సీఎం చంద్రబాబుతో
# ముస్లీం నేతల భేటీ



అమరావతి,

ఆలిండియా ముస్లిం లా బోర్డు సహా ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన పలు ముస్లిం సంఘాల ప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు, మంత్రి ఎన్ఎండి ఫరూఖ్, మండలి మాజీ చైర్మన్ షరీఫ్ సహా పార్టీ మైనారిటీ నేతలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును సచివాలయంలో కలిశారు. వక్ఫ్ యాక్ట్ సవరణ పై కేంద్ర ప్రభుత్వం చేసిన ప్రతిపాదనలపై తమ అభ్యంతరాలు తెలిపారు. కేంద్రం తీసుకువచ్చిన ఈ ప్రతిపాదన వల్ల వక్ఫ్ బోర్డు నిర్వీర్యం అవుతుందని....ఈ చర్య ముస్లిం వర్గ హక్కులు, మనోభావాలు దెబ్బతీస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంఘాల ప్రతినిధులు తమ అభ్యంతరాలను, ఆందోళనను వివరించారు.

వక్ఫ్ చట్టంలో మార్పులను అంగీకరించవద్దని, పార్లమెంట్ లో చట్టాన్ని వ్యతిరేకించాలని కోరుతూ ముఖ్యమంత్రికి వినతి పత్రం అందిం చారు.

దీనిపై చర్చించి తగు నిర్ణయం తీసుకుంటామని ముఖ్యమంత్రి ముస్లిం ప్రతినిధులకు తెలిపారు.

## సరిహద్దు గస్తీ ఇరు దేశాల మధ్య ముందడుగు



(మొదటి పేజి (తరువాయి)

ప్రాధాన్యంగా ఉండాలి. పరస్పర విశ్వాసం, గౌరవం, సున్నితత్వం అనేవి మన సంబంధాలకు ప్రాతిపదికగా ఉండాలి' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. గత ఐదేళ్లలో మోదీ-జిన్‌పింగ్‌లు అధికారికంగా చర్చలు జరపడం ఇదే తొలిసారి.

వాస్తవాధీన రేఖ (ఎల్ఏసీ) వెంబడి కొన్నేళ్లుగా కొనసాగుతున్న ఉద్రిక్తతలకు ముగింపు పలుకుతూ కీలక గస్తీ ఒప్పందం కుదిరిన నేపథ్యంలో వీరి భేటీ మరింత ప్రాధాన్యం సంతరించుకుంది.

## పాక్‌తో సయోధ్యకు కృషి చేయాల్సిందే

శ్రీనగర్ జమ్మూకశ్మీర్‌లో ఉగ్రవాదం, రక్తపాతంపై పీపుల్స్ డెమోక్రాటిక్ పార్టీ చీఫ్ మెహబూబా ముఫ్తీ పాత పల్లవే అందుకున్నారు. ఉగ్రవాదం, రక్తపాతానికి తెరపడాలంటే భారత్, పాక్ మధ్య సయోధ్య ఒక్కటే ఏకైక మార్గమని అన్నారు. అక్టోబర్ 20న గందేర్‌బల్‌లో ఉగ్రవాదుల కాల్పుల్లో ప్రాణాలు కోల్పోయిన డాక్టర్ షానవాజ్ దర్ నివాసానికి మెహబూబా ముఫ్తీ బుధవారంనాడు వెళ్లారు. ఈ సందర్భంగా మీడియాతో ఆమె మాట్లాడుతూ, ఇరుదేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుపోయారని అన్నారు. రెండు దేశాల శత్రుత్వం మధ్య జమ్మూకశ్మీర్ ప్రజలు చిక్కుకుని విలవిలాడుతున్నారు. వారి ప్రాణాలు, ఆస్తులు, ప్రతీదీ కోల్పోతూ బాధితులుగా మారుతున్నారు. మన పేద కార్మికులు సైతం బాధితులవుతున్నారు. డాక్టర్ షానవాజ్ కూడా ఈ తరహా బాధితుడే' అని మెహబూబా ముఫ్తీ అన్నారు.మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజ్‌పేయి చేసినట్టుగానే ఇరుదేశాలు కలిసి కూర్చుని సయోధ్య సాధించడం ఒక్కటే మార్గమని, అలాకాకుంటే ఇలాంటి దాడులు కొనసాగుతూనే ఉంటాయని మాజీ సీఎం అన్నారు. రెండు దేశాల మధ్య యుద్ధం కొనసాగినంత కాలం జమ్మూకశ్మీర్ ప్రజలు బాధితులుగానే మిగిలిపోతారన్నారు. ముఫ్తీ మాత్రమే కాదు...జమ్మూకశ్మీర్‌లోని ప్రతి ఒక్కరూ ఈ యుద్ధానికి తెరపడాలని కోరుకుంటున్నారని అన్నారు.

# తీరం వైపు దూసుకొస్తున్న తుఫాన్

విశాఖపట్నం, తూర్పు మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన 'దానా' తుపాను గురువారానికి బలపడి తీవ్ర తుపాను గా మారుతుందని విశాఖ వాతావరణ కేంద్రం అధికారి కేవీఎస్ శ్రీనివాస్ తెలిపారు. ప్రస్తుతానికి పారాదీప్‌కు 520 కిలోమీటర్ల దూరంలో తుపాను కేంద్రీకృతమై ఉందన్నారు. వాతావరణ కేంద్రం అధికారులు మాట్లాడుతూ తుపాను గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాములోపు తీరం దాటే అవకాశం ఉందన్నారు. పూరీ-సాగర్ ద్వీపం మధ్య సమీపంలో తీరం దాటనుందని చెప్పారు. గంటకు 15 కిలోమీటర్ల వేగంతో తుపాను కదులుతోందని, దీని ప్రభావంతో ఉమ్మడి శ్రీకాకుళం, విజయనగరం జిల్లాలోని తీర ప్రాంతం వెంబడి బలమైన ఈదురుగాలులు వీయనున్నాయని తెలిపారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో శుక్రవారం భారీ వర్షాలు కురుస్తాయని తెలిపారు. సముద్రం అలజడిగా ఉంటుందని, మత్స్యకారులు సముద్రంలోకి వేటకు వెళ్లకూడదు అని హెచ్చరించారు. అన్ని పోర్టులలో రెండో నెంబర్ హెచ్చరిక జారీ చేశామని వాతావరణ కేంద్రం అధికారులు వివరించారు. తూర్పుమధ్య బంగాళాఖాతంలో బలమైన తుపానుగా మారిన 'దానా' ముంచుకొస్తోంది. తీరం దాటనున్న నేపథ్యంలో ఆందోళన కలిగిస్తోంది. ప్రభావితం కానున్న రాష్ట్రాలు ముమ్మర ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకుంటున్నాయి. ఆంధ్రప్రదేశ్‌పై పాక్షిక ప్రభావం ఉండనుండడంతో రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ కీలక ఇవాళ (బుధవారం) ప్రకటన విడుదల చేసింది. దానా తుపాను రేపటికి వాయువ్య బంగాళాఖాతంలో తీవ్ర తుపానుగా రూపాంతరం చెందుతుందని, గడిచిన 6 గంటల్లో గంటకు 15 కిలోమీటర్ల వేగంతో తీరం దిశగా కదిలిందని వెల్లడించింది. ఈ తుపాను గురువారం అర్ధరాత్రి నుంచి శుక్రవారం తెల్లవారుజాము లోపు తీరం దాటే అవకాశం ఉందని ఏపీ విపత్తుల నిర్వహణ సంస్థ పేర్కొంది.

## బీఆర్ఎస్ నేతల అరెస్టు ఖండిస్తున్నం

హైదరాబాద్, అక్టోబర్ 23

రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేయకుండా చివరి వరకు అడ్డుకుంటామని మాజీ మంత్రి జగదీశ్‌రెడ్డి స్పష్టం చేశారు.బుధవారం తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ నల్లగొండ జిల్లా రామన్నపేటలో అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే ఆ మండలం అంతా నాశనమవుతుందని మండిపడ్డారు. ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొన్న బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య, మాజీ ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్‌ను పోలీసులు అరెస్టు చేయడాన్ని ఖండించారు.సిమెంట్ ఫ్యాక్టరీ ఏర్పాటు చేస్తే రామన్నపేట మండలంలో మూగజీవాలకు గడ్డి దొరకదని ఆవేదన వ్యక్తంచేశారు.

అవసరమైతే మరోసారి ప్రజాభిప్రాయ సేకరణ చేపట్టాలని డిమాండ్ చేశారు. నల్గొండకు మూసీ ద్వారా త్రాగునీరు ఇస్తామని హామీ ఇచ్చిన ప్రభుత్వం రామన్నపేటలో సిమెంట్ ఫ్యాక్టరీ ఎలా కడతారు అని ప్రశ్నించారు. తెలంగాణలో మోడీ, రేవంత్ మిలాఖత్ గురించి స్పష్టమవుతోందని పేర్కొన్నారు.

## శ్రీధర్‌బాబు సమక్షంలో ఎంవోయూ

(మొదటి పేజి (తరువాయి)

సైన్సెస్ కంపెనీలకు ఎంతో ప్రయోజనం చేకూరుతుందనితెలిపారు. జీనోమ్ వ్యాలీ మూడో దశ విస్తరణ పనులు చురుకుగా సాగుతున్నాయని వివరించారు. నవంబర్ 18న ఫార్మా రంగానికి అవసరమయ్యే కృత్రిమ మేధ సదస్సు జరుగుతుందని తెలిపారు.

ఎవరున్నా వదిలిట్టేది లేదు..

ఎమ్మెల్సీ జీవన్‌రెడ్డి అనుచరుడు, కాంగ్రెస్ నేత గంగారెడ్డి హత్య వెనుక ఎవరున్నా వదిలిపెట్టేది లేదని శ్రీధర్‌బాబు అన్నారు. అత్యంత సన్నిహితుడైన నేత చనిపోవడంతో జీవన్‌రెడ్డి బాధలో ఉన్నారని చెప్పారు. గంగారెడ్డి కుటుంబానికి అండగా ఉంటామని స్పష్టం చేశారు. గాంధీభవన్‌లో మంత్రితో ముఖాముఖిలో పాల్గొన్న శ్రీధర్‌బాబు.. కాంగ్రెస్ నేతలు, కార్యకర్తలు, ప్రజల నుంచి వినతిపత్రాలు, ఫిర్యాదులు స్వీకరించారు. టీపీసీసీ అధ్యక్షుడి ఆదేశాల మేరకు తాను జీవన్‌రెడ్డిని కలిశానని, గంగారెడ్డి హత్యపై పూర్తి విచారణ జరిపి ఆ కుటుంబానికి న్యాయం చేయాలని డీజీపీకి, జిల్లా ఎస్పీకి ఆదేశాలిచ్చామన్నారు.ఈ సందర్భంగా పోలీస్ రిక్రూట్‌మెంట్‌కు సంబంధించి జీవో నెంబర్ 46తో తాము ఇబ్బందులు పడుతున్నట్లు పలువురు అభ్యర్థులు మంత్రి దృష్టికి తెచ్చారు. దీనికి సంబంధించి ఈ నెల 26న సీఎస‌తో సమావేశం ఏర్పాటు చేయిస్తానని ఆయన వారికి హామీ ఇచ్చారు. అలాగే వికలాంగులు, డీఎస్సీ అభ్యర్థులు, వీఆర్ఏలు తదితరులు కలిసి తమ సమస్యలను మంత్రికి వివరించారు. మొత్తం 328 వినతి త్రాలు, ఫిర్యాదులు మంత్రి స్వీకరించారు.

# కరెంటు చార్జీల భారం వద్దు

హైదరాబాద్, విద్యుత్తు చార్జీలను పెంచి.. ప్రజలపై భారం మోపవద్దని శాసనమండలిలో ప్రతిపక్షనేత మధుసూదనాచారి డిమాండ్ చేశారు. రూ.1200 కోట్ల కోసం ప్రజల నడ్డి విరవడం అవివేకమని అన్నారు. విద్యుత్తు చార్జీల పెంపు ప్రతిపాదనలను విద్యుత్తు నియంత్రణ మండలి నిర్ద్వందంగా తిరస్కరించాలని కోరారు. 2024 -25 నుంచి 2028-29 కాలానికి దక్షిణ తెలంగాణ విద్యుత్తు పంపిణీ సంస్థ (టీజీఎస్పీడీసీఎల్) ప్రతిపాదించిన ఏఆర్ఆర్, వీలింగ్ చార్జీలు, రిటైల్ సరఫరా ధరలు, క్రాస్ సబ్సిడీ సర్‌చార్జీలపై ఈఆర్సీ బుధవారం బహిరంగ విచారణను నిర్వహించింది. ఈ విచారణకు బీఆర్ఎస్ పార్టీ తరఫున మధుసూదనాచారి, మాజీ హోంశాఖ మంత్రి మహమూద్ అలీ, ఎమ్మెల్సీలు సురభి వాణీదేవి, తక్కళ్లపల్లి రవీందర్‌రావు హాజరయ్యారు. విద్యుత్తు సంస్థలను వ్యాపార, లాభాలు గడించే కంపెనీలుగా చూడరాదని, కాంగ్రెస్ ప్రభుత్వం ఇలా వ్యవహరించడం అత్యంత దారుణమని మధుసూ దనాచారి మండిపడ్డారు. ఆర్థిక వ్యవస్థను పరిపుష్టం చేసేవిగా విద్యుత్తు సంస్థలను నడపాలని సూచించారు. ఫిక్స్‌డ్ చార్జీలను రూ.10 నుంచి రూ.50కి పెంచాలనుకోవడం దారుణ మని అన్నారు. డిస్కంలు అదనపు ఆదాయం పెంచుకోవడమంటే, ప్రజ లపై ఆదనపు భారం మోపడమేనని చెపా ్పరు. విద్యుత్తు చార్జీలు పెంచితే పారిశ్రామికరంగం కుదేలవుతుందన్నారు. పరిశ్రమలు మూత ్పడతాయని, ఇతర రాష్ట్రాలకు తరలివెళ్తాయని హెచ్చరించారు. రూ.1200 కోట్లకుపైగా ఆదాయం కోసం ఆర్రులుచాస్తున్నారని, ఇది రాష్ట్ర ప్రగతిని అడ్డుకోవడమే అవుతుందని అన్నారు. ఉదారంగా వ్యవహరించి రూ.1200 కోట్లను ప్రభుత్వమే సబ్సిడీ రూపంలో భరించాలని డిమాండ్ చేశారు

## ఈ సిఫారసులతో ధాన్యం పాలసీ-24 సిద్ధం

నాగేశ్వరరావుతో ఏర్పాటైన ఉప సంఘం పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. అన్ని వర్గాలతో చర్చించి, ఇతర రాష్ట్రాల్లో ఉన్న పరిస్థితులపై అధ్యయనం చేసి ఖరీఫ్ ధాన్యం పాలసీ-2024ని రూపొందించింది. సంబంధిత నివేదికను గురువారం సీఎం రేవంత్‌రెడ్డికి అందజేయనుంది.ఈనెల 26 న జరగనున్న రాష్ట్ర మంత్రి వర్గ సమావేశంలో ఖరీఫ్ ధాన్యం పాలసీకి ఆమోద ముద్ర వేయను న్నారు. మరోవైపు.. హైదరాబాద్‌లోని పౌరస ్రఫరాల భవన్‌లో బుధవారం మంత్రి వర్గ ఉప సంఘం భేటీ అయింది. నిజామాబాద్ జిల్లాకు చెందిన టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ గౌడ్, ప్రభుత్వ సలహాదారులు షబ్బీర్ అలీ, పోచారం శ్రీనివాస్ రెడ్డి తదిత ులు అభిప్రాయాలు సేకరిం చారు. ఈ సందర్భంగా మంత్రివర్గ ఉప సంఘం ప్రతిపాదన ను మంత్రి ఉత్తమ్ వెల్ల డించారు. ఖరీఫ్ ధాన్యం కొనుగోళ్లపై తుది నివేదిక సిద్ధమైందని, గురువారం సీఎం రేవంత్‌కు అందజేస్తామని వెల్లడించారు. బ్యాంకు గ్యారెంటీల తోపాటు మిల్లింగ్ చార్జీల పెంపుపైనా కీలక సిఫారసులు చేసినట్లు తెలిపారు. గోదాముల్లో 10 లక్షల టన్నుల ధాన్యం నిల్వ, ఆ సమయంలో తరుగు నష్టంపై ఉపసంఘం అధ్యయనం చేసినట్లు పేర్కొన్నారు.జిల్లాల నుంచి అందుతున్న సమాచారం ప్రకారం... 60.73 లక్షల ఎకరాల్లో వరి సాగు చేశారని... 146.70 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతుందని అంచనా వేస్తున్నట్లు చెప్పారు. 80 లక్షల టన్నుల ధాన్యం కొనుగోలు చేయాలని ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ఇందులో 30 లక్షల టన్నులు దొడ్డు రకం, 50 లక్షల టన్నులు సన్న రకం సేకరించేందుకు ప్రణాళికలు రూపొంది ంచినట్లు వెల్లడించారు. కొనుగోలు కేంద్రాల వద్దే నేరుగా రైతుల ఖాతాల్లో పడేలా ఏర్పాట్లు చేశామన్నారు. సన్న రకం ధాన్యం నిల్వకు ప్రత్యేకంగా గోదాములు ఉండాలని నిర్దేశించినట్లు తెలిపారు. మొత్తం 7,248 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రాంబి .స్తున్నామని, ఇందులో 2,539 కేంద్రాల్లో ఇప్పటికే కొనుగోళ్లు ప్రారంభమయ్యాయని వెల్లడించారు.

## ప్రజాభిప్రాయమని చెప్పి అడ్డుకుంటారా

- బిఆర్ఎస్ నేతల అరెస్ట్‌పై మండిపడ్డ కెటిఆర్
-కాంగ్రెస్ నియంతృత్వంగా వ్యవహరిస్తోందని విమర్శలు



హైదరాబాద్,అక్టోబర్23 రామన్నపేటలో దొంగచాటుగా నిర్మించ తలపెట్టిన అదానీ-అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై నిర్వహిస్తున్న పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు బీఆర్ఎస్ నేతలు వెళ్లకుండా
ఎక్కడికక్కడ అడ్డుకోవడం, హౌజ్ అరెస్టులు చేయడం దుర్మార్గమైన చర్య అని పార్టీ వర్కింగ్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ నాయక్, మాజీ ఎమ్మెల్యేలు భూపాల్ రెడ్డిని హౌస్ అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. మాజీ ఎమ్మెల్యేలు గాదరి కిషోర్ కుమార్, చిరుమర్తి లింగయ్యలు ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్లకుండా పోలీసులు అడ్డుకోవడం నియంతృత్వం కాక మరేంటని ప్రశ్నించారు. వీరితోపాటు ప్రజాసంఘాల ప్రతినిధులు, పర్యావరణవేత్తలను ముందస్తు అరెస్టులు చేసి భయభ్రాంతులకు గురిచేయడం రేవంత్ సర్కారు అణచివేత విధానాలకు నిదర్శనమని చెప్పారు. ఇంతటి నిర్బంధ పరిస్థితులను సృష్టించి నిర్వహించే పర్యావరణ ప్రజాభిప్రాయ సేకరణకు విలువ ఉండదన్నారు. ఇది ముమ్మాటికీ అదానీ ఆదేశాలతో ముఖ్యమంత్రి రేవంత్ సాగిస్తున్న అరాచక పర్వమని ఆగ్రహం వ్యక్తం చేశారు.
అక్రమంగా నిర్బంధించిన బీఆర్ఎస్ నాయకులతోపాటు ప్రజాసంఘాల నేతలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.కాంగ్రెస్ సర్కారుకు దుమ్ముంటే ఎలాంటి నిర్బంధాలు లేకుండా ప్రజాభిప్రాయ సేకరణ జరపాలన్నారు. అప్పుడే గుండెపగిలిన రైతుల ఆవేదన, చుట్టుపక్కల ప్రజల ఆక్రందన ఏ స్థాయిలో ఉందో తెలుస్తుందని చెప్పారు. నియంతృత్వ విధానాలతో ప్రజాభిప్రాయ సేకరణను మమ అనిపించి అదానీ సిమెంట్ ఫ్యాక్టరీ విషయంలో ముందుకెళ్లే ప్రయత్నం చేస్తే కాంగ్రెస్ సర్కారుకు ప్రజలే మరణశాసనం రాస్తారని తెలిపారు.

## ప్రజాభిప్రాయ సేకరణ ఓ ప్రహసనం

- బిఆర్ఎస్ నేత ముందస్తు అరెస్ట్ దారుణం
-మండిపడ్డ మాజీమంత్రి జగదీశ్ రెడ్డి

యాదాద్రి భువనగిరి,అక్టోబర్23 రామన్నపేటల నిర్మించ తల పెట్టిన అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీపై ప్రజాభిప్రాయ సేకరణకు వెళ్తున్న మాజీ ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యేలు చిరుమర్తి లింగయ్య, రవీందర్ కుమార్, కంచర్ల భూపాల్ రెడ్డి, ప్రజా సంఘాల నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీకి సంబంధించి నేడు జరుగుతున్న ప్రజాభిప్రాయ సేకరణ ఒక ప్రహసనం అన్నారు. ప్రజల మధ్య జరపకుండా ఎక్కడో మారుమూలలో దొంగ చాటుగా రాసుకోడానికి ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. మా అభిప్రాయాలు చెప్పడానికి వెళ్తున్న ప్రజా ప్రతినిధులను అడ్డగిస్తున్నారు.
జిల్లా వ్యాప్తంగా ప్రజలను, ప్రజాసంఘాల నాయకులను, ప్రజా ప్రతినిధులను, పార్టీల నాయకులను అరెస్ట్ చేసి ఏ ప్రజల అభిప్రాయాలు తీసుకుంటారని ప్రశ్నించారు. నల్లగొండ, యాదాద్రి, రాచకొండ కమిషనరేట్ పోలీస్ అధికారులు, జిల్లా కలెక్టర్లు ఈ నిర్బంధాలకు బాధ్యత వహించాల్సి వస్తుందన్నారు. రేవంత్ రెడ్డి పరిపాలనకు రోజులు దగ్గర పడ్డాయన్నారు. కోదండరాం, హరగోపాల్ ఇప్పుడైనా గొంతులు విప్పుతారా? అని నిలదీశారు. ఎటువంటి ఆటంకాలు లేకుండా ప్రజలందరూ వాళ్ల అభిప్రాయాన్ని స్వేచ్ఛగా చెప్పే వాతావరణం కల్పించి ప్రజాభిప్రాయ సేకరణ చేయాలని డిమాండ్ చేశారు. నిర్భందించిన ప్రజా ప్రతినిధులను వెంటనే విడుదల చేయాలన్నారు.

## ప్రతిష్టకు భంగం కలిగించిన బండి సంజయ్

హైదరాబాద్,అక్టోబర్23: కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్‌కు బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ లీగల్ నోటీస్ పంపించారు. తన పరువుకు నష్టం కలిగేంచేలా వ్యాఖ్యలు చేశారని పేర్కొన్నారు. వారం రోజుల్లో బేషరతుగా క్షమాపణలు చెప్పకపోతే లీగల్ యాక్షన్ తప్పదని హెచ్చరించారు. బండి సంజయ్ కామెంట్స్ నిరాధారమైనని, తనపై తప్పుడు ఆరోపణలని వెల్లడించారు. ఆయన వ్యాఖ్యలు తన వ్యక్తిత్వాన్ని అవమానపరిచేలా, ప్రతిష్టను దిగజార్చేలా ఉన్నాయన్నారు.తనను అప్రతిష్ట పాలు చేయాలన్న దురుద్దేశతంతోనే ఆయన కామెంట్స్ చేశారని నోటీసులో కేటీఆర్ తెలిపారు. ఎలాంటి ఆధారాలు లేకుండా ఇష్టానుసారంగా తన పరువుకు భంగం కలిగించే వ్యాఖ్యలు చేస్తే చట్ట పరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. అసత్య ప్రచారం చేసినందుకు బహిరంగ క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. వారం రోజుల్లోగా క్షమాపణలు చెప్పకుంటే పరువు నష్టం దావా, క్రిమినల్ ప్రొసీడింగ్స్‌ను ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.

## ఏనుగుదాడిలో వ్యక్తి మృతి

చిత్తూరు,అక్టోబర్23 రామకుప్పం అటవీ సమీపంలో ఏనుగు ఓ వ్యక్తిపై దాడి చేసి తొక్కి చంపింది. ఈ ఘటన రామకుప్పం మండలంలో చోటుచేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. చిత్తూరు జిల్లా రామకుప్పం మండల పరిధిలోని పీఎంకే తాండా సమీపంలోని సాకలనత్తం కొండ ప్రాంతంలో గ్రామానికి చెందిన రెడ్డు నాయక్ ( 47) పై మంగళవారం రాత్రి ఏనుగు దాడి చేయటంతో అతను మృతి చెందాడు.

# ఈ నెల 26న మాదిగల ధర్మయుద్ధ మహాసభను విజయవంతం చేయాలి

వర్ధన్నపేట, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): వర్ధన్నపేట మండలం ఇల్లంద గ్రామంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల వారు బుధవారం సమావేశమైనారు. ఎమ్మార్పీఎస్ ఇల్లంద సీనియర్ నాయకులు తాండ్ర రాజేందర్ మాదిగ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎంఎస్పి రాష్ట్ర నాయకులు బిర్రు మహేందర్ మాదిగ హాజరైనారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అసెంబ్లీ సాక్షిగా దేశంలోనే మొదటిసారి తానే వర్గీకరణ చేస్తానని, అవసరమైతే గతంలో ఇచ్చిన ఉద్యోగ నోటిఫికేషన్ లకు ప్రత్యేకంగా ఆర్డినెన్స్ ను తీసుకువచ్చి, మాదిగలకు న్యాయం చేస్తానని చెప్పారు. ఇప్పటివరకు చేయకపోగా కమిటీలు, కమిషన్ల పేర్లతో కాలయాపన చేస్తూ, మాదిగలను నమ్మించి మోసం చేయడం అలవాటుగా మార్చుకున్నారని మహేందర్ విమర్శించారు. గ్రూప్-1 గ్రూప్-2 తో పాటు డిసెంబర్ నాటికి లక్ష ఉద్యోగాలు భర్తీ చేస్తానని చెబుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వర్గీకరణ లేకుండానే, వాటిని పూర్తిచేసే పనిలో ఉన్నారని మాదిగలను మోసం చేస్తున్న రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని ఖండిస్తూ, మహాజన నేత మంద కృష్ణ మాదిగ వరంగల్ ఉమ్మడి జిల్లాల పర్యటనలో భాగంగా ఈ నెల 26న ఉమ్మడి వరంగల్ జిల్లా ధర్మ యుద్ధ మహసభ డి కన్వినెన్స్ ఏసి హాల్ హంటర్ రోడ్ శాయంపేట్ వద్ద నిర్వహించబోయే సభకి జిల్లాలోని ప్రతి ఒక్క మాదిగ విద్యార్థి, నిరుద్యోగులు అధిక సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మైదం సంతోష్ మాదిగ, సారయ్య మాదిగ, రత్నాకర్ మాదిగ, రాజు మాదిగ, జోగుల పరుశురాములు మాదిగ, సురేష్ మాదిగ అనిల్ మాదిగ, అనిల్ కుమార్ మాదిగ, సారంగపాణి మాదిగ, చింటు మాదిగ, దుప్పెల్లి బాబు మాదిగ, రమేష్ మాదిగ, రాజ్ కుమార్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.



# తిరుమలలో టిక్కెట్ల దందా వ్యవహారం

### కలకలం రేపుతున్న దళారీల దందా

తిరుమల,అక్టోబర్23 తిరుమల వీఐపీ బ్రేక్ దర్శనం టికెట్ల దుర్వినియోగం తీవ్ర వివాదా స్పదమైంది. బ్లాక్‌లో వీఐపీ దర్శన టికెట్లు అమ్ముకుంటున్నారని ఇప్పటికే తీవ్ర విమర్శలు వ్యక్తమవు తున్నాయి.. ఇప్పటికే.. పలువురు ప్రజాప్రతినిధుల పేరిట విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తామని.. దళారులు భక్తుల నుంచి భారీ మొత్తంలో డబ్బులు వసూలు చేస్తూ పోలీసులకు చిక్కిన విషయం తెలిసిందే.. ఇటీవల ఇదే విషయంలో ఏపీకి చెందిన ఓ ఎమ్మెల్సీ పై కూడా కేసు నమోదైంది.. బ్రేక్ టికెట్ల పేరిట డబ్బులు వసూలు చేసినట్లు ఆమెపై కేసు నమోదైంది. ఈ తరుణంలోనే ఓ రాష్ట్రానికి చెందిన సీఎం పేరుతో ఏకంగా.. ఆయన లెటర్ హెడ్ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను అమ్మేందుకు ప్రయత్నించి ఓ దళారీ అడ్డంగా బుక్కయ్యాడు. పాండిచ్చేరి సీఎం లేఖ ద్వారా విఐపి బ్రేక్ దర్శనం టికెట్లను ఇప్పిస్తానని డబ్బులు వసూలు చేస్తున్న దళారికి తిరుమల పోలీసులు అతనికి దిమ్మతిరిగేలా చెక్ పెట్టారు. పుదుచ్చేరి సీఎం లేఖ ద్వారా వీఐపీ బ్రేక్ టికెట్లను విక్రయిస్తుండగా దళారీ బద్మనాభం అలియాస్ భరత్ ను తిరుమల టూ టౌన్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పద్మనాభం ఈ నెల 21 న నెల్లూరుకు చెందిన ఐదుగురు భక్తులకు విఐపి బ్రేక్ దర్శనం ఇప్పిస్తానని రూ. 23 వేలు తీసుకున్నాడు.. విఐపి దర్శనం టికెట్స్ కాకుండా రూ.300 ప్రత్యేక ప్రవేశ దర్శనం టికెట్లను ఇప్పించాడు. విఐపి దర్శనం టికెట్లు రాకపోవడంతో డబ్బులు తిరిగి ఇవ్వాలని నెల్లూరుకు చెందిన భక్తుడు విజయ్ కుమార్.. డిమాండ్ చేశారు. డబ్బులు తిరిగి ఇచ్చేందుకు బద్మనాభం నిరాకరించడంతో విజయ్ కుమార్ టిటిడి విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశాడు.. ఈ మేరకు భక్తుడు తిరుమల టూ టౌన్ పిఎస్ లో ఫిర్యాదు చేశాడు.. దీంతో అతని స్టేట్‌మెంట్‌ను విజిలెన్స్ ఇన్స్పెక్టర్ శంకర్ బాబు రికార్డ్ చేశారు.. ఈ ఘటనపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.ం
ఇదిలాఉంటే.. బ్రేక్ దర్శనం టికెట్లు విక్రయించిన విషయంలో ఇటీవల ఏపీకి చెందిన ఎమ్మెల్సీ జకియా ఖానంపై పోలీసులు కేసు నమోదు చేశారు. ఎమ్మెల్సీ సిఫార్సు లేఖపై 6 టికెట్లు భక్తులు పొందినట్లు ఫిర్యాదు చేశారు. ఒక్కో టికెట్‌కు 10వేల రూపాయలు భక్తుల నుంచి తీసుకున్నట్లు చెప్పడంతో.. ఆమెపై పోలీసులు కేసు నమోదు చేశారు.. ఈ ఘటన జరిగిన కొన్ని రోజులకే.. పాండిచ్చేరి సీఎం లేఖ తో వీఐపీ బ్రేక్ దర్శన టికెట్లను విక్రయించడం కలకలం రేపుతోంది.

## క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలు పరిష్కరించాల

### సిఐటియు జిల్లా నాయకుల డిమాండ్

మంగళగిరి,అక్టోబర్23 మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో పనిచేస్తున్న క్లాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా నాయకులు ఎస్ ఎస్ జంగయ్య అన్నారు. క్లాప్ ఆటో డ్రైవర్ల రెండు నెలల వేతనాలు చెల్లించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ క్లాస్ ఆటో డ్రైవర్ల యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో మంగళగిరి తాడేపల్లి నగరపాలక సంస్థ మంగళగిరి కార్యాలయం ఎదుట బుధవారం ఆటో డ్రైవర్లు నిరవధిక సమ్మె శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు. చాంగయ్య తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ సాలీ సాలని వేతనాలతో క్లాప్ డ్రైవర్లుగా పనిచేస్తున్నారని, రెండు నెలలుగా కాంట్రాక్టర్ వేతనాలు చెల్లించకపోవడంతో ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.
కనీస వేతనం 26 వేల రూపాయలు కూడా ఇవ్వడం లేదని అన్నారు. 12,500 వేతనానికి మాత్రమే చేస్తున్నప్పటికీ సక్రమంగా వేతనాలు చెల్లించడం లేదని విమర్శించారు. పిఎఫ్, ఈఎస్ఐ అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సిఐటియు పట్టణ అధ్యక్ష కార్యదర్శులు వై కమలాకర్, ఎం బాలాజీ, ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పిల్లల మర్రి బాలకృష్ణ లు ప్రసంగించారు. క్రాప్ ఆటో డ్రైవర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేశారు. వేతనాలు చెల్లిస్తేనే సమ్మె నిర్మిస్తారని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో క్లాప్ ఆటో డ్రైవర్ల యూనియన్ నాయకులు రవి, మనీ, నాని, సతీష్, శివ, యోహాన్, ఆర్ కృష్ణ, సాయి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉంటేనే డెంగ్యూ వ్యాధిని నివారించవచ్చు
- వైద్యాధికారి డాక్టర్ సరోజ

చెన్నారావుపేట, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): డెంగ్యూ లాంటి ప్రాణాంతక వ్యాధులు, సీజనల్ వ్యాధులు నివారించాలంటే ప్రజలు అప్రమత్తంగా ఉంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని వైద్యాధికారి డాక్టర్ సరోజ అన్నారు. బుధవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని మగ్దూంపురం గ్రామంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరంలో వారు మాట్లాడుతూ ప్రస్తుత సీజన్ లో వ్యాధులు వ్యాపించే అవకాశం ఉందని అన్నారు. ప్రజలు ఇంటి చుట్టూ ఉన్న వాడుకలో లేని వస్తువులను నిర్వీర్యం చేయాలని సూచించారు. వైద్య శిబిరంలో ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి, జ్వర పీడితుల నుండి రక్త పరీక్షలు సేకరించి, మందులు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో దోమల మందు పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో సబ్ యూనిట్ ఆఫీసర్ నందా, హెల్త్ సూపర్ వైజర్ రామెల్, వైద్య సిబ్బంది సురేందర్, మంజుల, రాణి, ఆశా కార్యకర్తలు, గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీవారిని దర్శించుకున్న సీతక్క

### పండితుల వేదాశీర్వచనం



తిరుమల,అక్టోబర్23 తిరుమల శ్రీ వేంకటేశ్వర స్వామివారిని మంత్రి సీతక్క దర్శించు కున్నారు. బుధ వారం ఉదయం వీఐపీ బ్రేక్ సమ యంలో శ్రీవా రిని దర్శిం చుకుని మొ క్కులు తీర్చుకున్నారు. ఆమెతో పాటు వరంగ్ మేయర్ గుండు సుధారాణి కూడా ఉన్నారు. అనంతరం రంగనాయకుల మం డపంలో ఆలయ పండితులు మంత్రి సీతక్కు వేదాశీర్వచనం అందించగా, అధికారులు స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేశారు. ఈ సందర్భంగా ఆలయం వెలుపల మీడియాతో మాట్లాడుతూ.. శ్రీవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. పని ఒత్తిడి వల్ల మొక్కులు చెల్లించుకోవడం ఆలస్యమైందని చెప్పారు. వయనాడ్‌లో ప్రియాంక గాంధీ గెలవాలని కోరుకున్నట్లు తెలిపారు. తెలుగు రాష్ట్రాల ప్రజలు సుఖ సంతోషాలతో ఉండాలని భగవంతుడిని ప్రార్థించినట్లు తెలిపారు. కాగా, తిరుమలలో తెలంగాణకు చెందిన ప్రజాప్రతినిథులపై టీటీడీ అధికారులు చిన్నచూపు చూస్తున్నారని కాంగ్రెస్ ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి, ఎమ్మెల్సీ బల్మూరి వెంటక్ ఆరోపించారు. సోమవారం ఇరువురు నేతలు కలిసి తిరుమల శ్రీవారి దర్శనానికి వెళ్లారు. అయితే తిరుమలలో తమకు సరైన గౌరవం ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫారసు లేఖలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఏపీకి చెందిన ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ప్రజా ప్రతినిధులు భద్రాచలం, యాదాద్రి ఆలయానికి వచ్చినప్పుడు వారికి ప్రొటోకాల్ అమలవుతోందన్నారు. కానీ తెలంగాణ ఎమ్మెల్యేలపై తిరుమలలో ఎందుకు చిన్నచూపు అని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజా ప్రతినిధులు సిఫార్సు చేస్తే కనీసం గదులు కూడా ఇవ్వరా అని ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి ప్రశ్నించారు. ఏపీ సీఎం చంద్రబాబు మాత్రం తనకు తెలుగు రాష్ట్రాలు రెండు కళ్లలాంటివని చెబుతారు, కానీ తిరుమలలో తెలంగాణ నేతల పరిస్థితి అందుకు భిన్నంగా ఉందన్నారు. టీడీపీ, వైసీపీ నేతలు తెలంగాణలో వ్యాపారాలు చేసుకోవచ్చా, ఏపీ ఎమ్మెల్యేలను రానివ్వకుండా మేం కూడా అడ్డుకోవాలా అన్నారు. తెలంగాణ ఆలయాల్లో ఏపీ ప్రజాప్రతినిధులకు ప్రొటోకాల్ లేకుండా ఉండాలన్నారు.
దీని కోసం వచ్చే తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో తీర్మానం చేస్తామని బల్మూరి వెంకట్, అనిరుధ్‌రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఇప్పటికైనా ఏపీ సీఎం చంద్రబాబు తిరుమలలో తెలంగాణ ప్రజా ప్రతినిధులకు ప్రొటోకాల్, వారి సిఫార్సు లేఖలపై స్పందించాలని బల్మూరి వెంకట్ కోరిన విషయం తెలిసిందే.

## నిరుపేద కుటుంబాలకు ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చేయూత

**- నిత్యవసర వస్తువుల పంపిణీ**



రాయపర్తి, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల పరిధిలో మృతుల కుటుంబాలను బుధవారం ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ వారు పరామర్శించారు. మండలంలోని పెరికేడు గ్రామానికి చెందిన ఊగ వెంకటమ్మ ఇటీవల మృతి చెందారు. కొండాపూర్ గ్రామానికి చెందిన నాగరాజు ఇటీవల మృతి చెందారు. ఆ గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాల బంధుమిత్రుల తెలంగాణ రాష్ట్ర ఎస్టీ యూనియన్ ఉపాధ్యక్షులు సురేంద్ర రాథోడ్ నాయక్ దృష్టికి తీసుకువెళ్లారు. దీంతో ఆ నిరుపేద కుటుంబాలను ఆదుకోవాలని ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి వారు తీసుకువెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ పరుపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబాలకు అండగా నిలిచారు. బాధిత కుటుంబాలకు నిత్యవసర సరుకులను ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ కార్యకర్త వల్లాల సుధాకర్ ద్వారా పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిరికేడు కొండాపూర్ గ్రామాలకు చెందిన కొండ యాకయ్య, నాగరాజు, రాధారపు రాజు, కూరపాటి ప్రభాకర్, ఎండి ఖదీర్, సదానందం, రామ్మూర్తి, ఐలయ్య, మహేందర్, ఇరు గ్రామాల స్థానికులు, యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## వివాదాలకు తావివ్వకుండా అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమాచార సేకరణ చేయాలి

**- బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్**



వరంగల్ బ్యూరో అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): ఎలాంటి వివాదాలకు తావు లేకుండా, అన్ని వర్గాల ప్రజల సమగ్ర సమచార సేకరణ చేయాలని బీసీ కమిషన్ చైర్మన్ నిరంజన్ తెలిపారు. బుధవారం హైదరాబాద్ నుండి అన్ని వర్గాల సమగ్ర కుటుంబ సమాచార సేకరణపై ఉమ్మడి జిల్లాల పరిధిలో నిర్వహించనున్న ప్రజాభిప్రాయ సేకరణపై జిల్లాల వారీగా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి పాల్గొన్నారు. ఈ సమీక్షలో అన్ని వర్గాల కుటుంబ సమగ్ర సమాచార ప్రక్రియను సజావుగా, పారదర్శకంగా నిర్వహించడానికి నవంబర్ 2వ, తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వరంగల్ ఉమ్మడి జిల్లాకు చెందిన వివిధ వర్గాల ప్రజల నుండి గణనపై విజ్ఞాపనలు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ ప్రక్రియలో ప్రజల నుంచి వచ్చే అన్ని అభ్యంతరాలు, సూచనలు పరిగణలోకి తీసుకుని, కుటుంబ సమాచార సేకరణ ప్రక్రియలో ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులపై సమగ్ర సమచారం సేకరించనున్నట్లు ఆయన తెలిపారు. జిల్లా కలెక్టర్లకు ఈ ప్రక్రియలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు ప్రణాళికలు రూపొందించి, నిష్పక్షపాతంగా సర్వే పూర్తి చేయాలని సూచించారు.వీడియో కాన్ఫెరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి మాట్లాడుతూ అన్ని కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ అంశాలపై నవంబర్ 2వ, తేదీన హన్మకొండ జిల్లా కలెక్టర్ కార్యాలయంలో కమిషన చైర్మన్ నిరంజన్ నిర్వహించే ప్రజాభిప్రాయ సేకరణలో పాల్గొనే విధంగా ప్రజా ప్రతినిధులకు, మేధావులు, వివిధ కుల సంఘాల నాయకులకు సమాచారం ఇవ్వాలని సూచించారు. ఈ సమావేశంలో బీసీ సంక్షేమ అధికారి పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాలను పరామర్శించిన బిఆర్ఎస్ నాయకులు



రాయపర్తి, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): రాయపర్తి మండల కేంద్రంలో బుధవారం ఇటీవల మృతి చెందిన బాధిత కుటుంబాలను బిఆర్ఎస్ నాయకులు పరామర్శించారు. బిఆర్ఎస్ జిల్లా నాయకులు బిల్లా సుధీర్ రెడ్డి ఆధ్వర్యంలో అల్లాడి చంద్రమౌళి, మైస జయలక్ష్మి కుటుంబ సభ్యులను సందర్శించి, ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఇరు కుటుంబాలలో చేపట్టిన దశ దిన కర్మ కార్యక్రమాలకు బిఆర్ఎస్ నాయకులు హాజరైనారు. వారి వెంట రాయపర్తి మాజీ సర్పంచ్ గారే నర్సయ్య, బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు ముద్రబోయిన సుధాకర్, బీసీ సెల్ మండల ఉపాధ్యక్షులు పోగులకొండ వేణు, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులు పరిశీలించిన వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య









కాజీపేట, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): కాజీపేట అయోధ్యపురంలో 160 ఎకరాలలో నిర్మాణం చేస్తున్న రైల్వే వ్యాగన్ తయారీ పరిశ్రమ నిర్మాణ పనులను బుధవారం వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ కడియం కావ్య సంబంధిత శాఖ అధికారులతో కలిసి వ్యాగన్ ఫ్యాక్టరీ నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పర్యవేక్షించారు. చిరకాల కోరికైన రైల్వే కోచ్ ఫ్యాక్టరీ సాధించుకునేందుకు తమ వంతు కృషి చేస్తానని ఎంపి తెలిపారు. కోచ్ ఫ్యాక్టరీ సాధించుకుంటే కాజీపేట జంక్షన్ సికింద్రాబాద్ కు ధీటుగా అభివృద్ధి చేసుకోవచ్చని అన్నారు. అలాగే స్థానికంగా ప్రత్యక్షంగా, పరోక్షంగా ఉపాధి అవకాశాలు లభిస్తాయని అన్నారు. కాజీపేట రైల్వే డివిజన్, కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటుకు శాయశక్తులా కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం వరంగల్ పశ్చిమ శాసనసభ్యులు నాయిని రాజేందర్ రెడ్డితో కలిసి కాజీపేట రైల్వే స్టేషన్ జంక్షన్ వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం కావ్య సందర్శించారు. ఈ సందర్భంగా వరంగల్ ఎంపీ మాట్లాడుతూ ఉత్తర, దక్షిణ భారతదేశాన్ని కలిపే కాజీపేట రైల్వే జంక్షన్ పై రైళ్ల రద్దీ పెరుగుతోందని, రైళ్ల హాల్టింగ్, క్రాసింగ్ తో రాకపోకలకు అంతరాయం ఏర్పడటమే కాకుండా ప్రయాణికులు అవస్థలు పడాల్సి వస్తోందన్నారు. ఈ సమస్యకు చెక్ పెట్టేందుకు మరికొన్ని ప్లాట్ ఫామ్ లను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని, వరంగల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ కడియం కావ్య అన్నారు. రైల్వే స్టేషన్ లో నిర్మాణంలో ఉన్న ఆర్ఓబితో పాటు వెయిటింగ్ హాల్ పనులను పరిశీలించారు. మహిళలకు ప్రత్యేకంగా వెయిటింగ్ హాల్ ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు. దివ్యాంగులకు సైతం ప్రత్యేకంగా, వెయిటింగ్ హాల్, టాయిలెట్లను ఏర్పాటు చేయాలని చెప్పారు. రైల్వే స్టేషన్ లో ఉన్న ప్రయాణికులతో మాట్లాడిన ఎంపీ సౌకర్యాలపై ఆరా తీశారు. 30 ఏళ్లుగా రైల్వే స్టేషన్ సమీపంలో బస్టాండ్ లేకపోవడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. డీజిల్ కాలనీలో తాగునీటి సమస్యతో ఇబ్బందులు పడుతున్నారని త్వరలో జీఎం దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కారానికి కృషి చేస్తానని స్పష్టం చేశారు. అనంతరం రైల్వే ఆసుపత్రిని వరంగల్ ఎంపీ డాక్టర్ కడియం సందర్శించి, ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న రోగుల వద్దకు వెళ్లి, వైద్య సేవలు ఎలా అందుతున్నాయో అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలోని ప్రతీ విభాగాన్ని ఎంపీ డా. కడియం కావ్య క్షుణ్ణంగా పరిశీలించారు. ఆస్పత్రిలోని పలు సమస్యలను తెలుసుకున్న ఎంపి త్వరలోనే వాటి పరిష్కార దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం ప్లానింగ్ హెడ్ క్వాటర్ సికింద్రాబాద్ లక్ష్మీనారాయణ, సీనియర్ డిఎన్ఏ డీజిల్ కాలనీ వెంకట్, సిడిఎంఈ డీజిల్ అనికేత్, రామరాజు, ఎస్ ఎస్ సి వర్క్స్ సత్య రావు, అధికారులు ప్రజాప్రతినిధులు స్థానిక నాయకులు పాల్గొన్నారు.

## కొనుగోలు కేంద్రాల నిర్వహణ పకడ్బందీగా నిర్వహించాలి

**- వరంగల్ జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి**





వరంగల్ బ్యూరో, అక్టోబర్ 23,(జర్నలిస్ట్ వార్త): డిసిసిబి సమావేశ మందిరంలో బుధవారం జిల్లా సహకార శాఖ అధికారిణి నీరజ ఆధ్వర్యంలో కొనుగోలు సెంటర్ల ఇంచార్జీలకు నిర్వహించనున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణపై పవర్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారదా దేవి, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అనురాధ , సివిల్ సప్లై అధికారిని సంధ్యారాణి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతు నష్ట పోకుండా, రైతులు గిట్టుబాటు ధర కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. వరి ధాన్యం కొనుగోలులో గతంలో కంటే ఈ సారి ప్రభుత్వం సన్న రకం ధాన్యానికి బోనస్ గా 500 చెల్లించే క్రమంలో రైతులు మధ్య దళారులకు అమ్ముకోకుండా, ఎక్కువ మొత్తం ప్రభుత్వ కొనుగోలు సెంటర్లకు వచ్చే అవకాశం ఉన్నందున అందుకు అనుకూలంగా కొనుగోలు కేంద్రాల పనిచేసి, సిబ్బందిని పెంచుకొని, కొనుగోలు సెంటర్లలో వేరువేరుగా సన్నరకం, దొడ్డురకంకు వేరు వేరును ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. అందుకు సెంటర్ నిర్వాహకులు పకడ్బందీ ఏర్పాట్లు చేయవలసిందిగా సంబంధిత అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ నిబంధనల మేరకు 17 శాతం లోబడి ఉన్న తేమ ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రాలలో అకాల వర్షాల వల్ల ఏ ఒక్క ధాన్యం గింజ తడవకుండా ఉండేందుకు టార్పాలిన్, ధాన్యాలను తూకం కొలచే యంత్రాలు, తేమశాతం చూసే యంత్రాలు ఇతర అన్ని సౌకర్యాలు కల్పించేందుకు సంబంధిత అధికారులు చొరవ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా 33 సన్న రకాల వరి ధాన్యాలకు గానూ మన జిల్లాలో 10 నుండి 12 రకాల వరి ధాన్యాన్ని మాత్రమే రైతులు పండించారని తెలిపారు. రైతులు పండించిన పంటను కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చే ధాన్యాన్ని గుర్తించుటలో ప్రావీణ్యం కలిగి ఉండాలని సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. రైతులకు ముందస్తుగా అవగాహన కల్పించి, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలను ముందుగానే గ్రామపంచాయతీలలో, ముఖ్య కూడలిలో, రచ్చబండ లలో టాంటాములు వేయించి రైతులకు అవగాహన కల్పించాలని వ్యవసాయ శాఖ అధికారికి సూచించారు. అకాల వర్షాలు వచ్చినట్లయితే ఒక్క దాన్యాయం గింజ కూడా తడవకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలను ముందుగానే ఏర్పాట్లు చేయాలని, ఎలాంటి సమస్య రాకుండా సంబంధిత శాఖల అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. రైతులకు ఇబ్బంది కలగకుండా చూసుకోవలసిన బాధ్యతను కలిగి ఉండాలని ఈ సందర్భంగా వారికి గుర్తు చేశారు.అదనపు కలెక్టర్ మాట్లాడతూకొనుగోలు కేంద్రాలలో ఎలాంటి అవకతవకలకు పాల్పడినట్లయితే గుర్తించుటకు వీలుగా, కొనుగోలు కేంద్రానికి ఒక్కొక్క సెంటర్ కి ఒక్కొక్క నెంబర్ ఉంటుందని అన్నారు. సెంటర్ నెంబర్ ఆధారం గా ఏ సెంటర్లో ధాన్యం సేకరించారో తెలుస్తుందని సూచించారు. ప్రభుత్వ నిబంధనల మేరకు తాలు, తేమ శాతం, ఉన్న ధాన్యాన్ని సేకరించాలని, అందుకు భిన్నంగా సేకరించిన సెంటర్ ఇంచార్జీ పై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సెంటర్ ఇన్చార్జిలను ఆదేశించారు. ఒక్కొక్క కొనుగోలు సెంటర్ కి ఒక్కొక్క ఐడి నెంబర్ తో పాటు, రైతు ఐడి నెంబర్ / %ఔ+ూ% అని గన్ని లా పై పెన్సిల్ తో మార్క్ చేయవలసి ఉంటుందని తెలిపారు. సన్న వడ్ల గన్నికి ఎరుపు రంగు దారంతో, దొడ్డ రకం వడ్ల గన్నికి పచ్చ రంగు దారంతో కుట్టి, వేరు వేరుగా ఉండేలా చూడాలని అన్నారు. గన్ని బ్యాగ్ లు సరిపడా లేనట్లయితే ముందే గుర్తించి, ఇండెంట్ పెట్టుకోవాలని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కొనుగోలు కేంద్రాల సెంటర్ ఇన్చార్జీలు పాల్గొన్నారు.